# కలలలో వెలుగుబాటు

**- భార్గవ**



అసలు వెళ్ళకూడదనే అనుకున్నా. కానీ తప్ప లేదు. మిత్రుల బలవంతం మీద వెళ్ళవలసి వచ్చింది. ఉద్యోగంలో వున్నంతకాలం నా విధులను నేను నిర్వర్తించాను నా చేతనైనంతవరకు. అందుకా ఈ సన్మానం? సభావేదిక మీద కూర్చున్నానే తప్ప మనసంతా శేఖరం నడుపుతున్న అనాథ బాలికల వసతి గృహం మీదే వున్నది. పాపం కష్టపడి తన ఆస్తినంతా ఖర్చుపెట్టి భవనాన్ని నిర్మించాడు. ముష్టి ఎత్తి అనాథలను పోషిస్తున్నాడు. రకరకాల పిల్లలు. మూడేళ్ళ నుంచి ఇరవై ఏళ్ళదాకా వున్నవాళ్ళు. పాతికమంది కన్నా ఎక్కువగా ఆ భవనంలో వుండలేరు. ఇంకా పెద్ద ఇల్లు కావాలని తపన. తీరిక వున్నవాళ్ళు వచ్చి చదువు సంధ్యలు నేర్పుతున్నారు. కొందరు వృత్తి విద్యలు నేర్పుకుంటున్నారు. రెండునెలల నుంచి విరాళాలు లేవు. డబ్బుకు కటకట. నా దగ్గరేముంది. వున్న కాస్తా ఎప్పుడో వాడికి అప్పజెప్పాను. ఈ సన్మానంలో ఏమన్నా లభిస్తే ఆ పిల్లల కోసమివ్వాలనే సంకల్పంతోనే అంగీకరించాను. ఎంతోఅట్టహాసంతోసభజరుగుతున్నది. నా శరీరం మాత్రమే అక్కడున్నది. ఒక అరడజను పూలదండలు, ఒక సీలు వేసిన కవరు ఇచ్చారు. దండలను ఎవరో నా వెంట తీసుకొని వస్తారంటే వినకుండా వాటిని తీసికొని బయటకు వచ్చాను. రోడ్డు మీదకు రాగానే నా దారి నాది. వెంట ఎవరూ రాలేదు. ఆడుకొంటున్న పిల్లలు కన్పించారు. చేతిలో వుందేమీ లేదు. ఆ దండలనే వాళ్ళ మెడలలో వేశాను. వాళ్ళ ఆనందం నన్ను చకితుణ్ణి చేసింది. ఇంకా ఏమీ ఇవ్వలేక పోయానే అనే దిగులుతో వెళ్ళిపోయి శేఖరానికి ఆ కవరును అందజేశాను. అందు లో ఎంతుందో నాకు తెలియదు. ఎంత వుంటే అంతా అనాథలకే అని చెప్పి సెలవు తీసుకున్నాను. ఒక్క షరతును మాత్రం పెట్టాను. దానికి అంగీకరించాడు. రోజూ కొంతకాలం ఆ పిల్లల దగ్గర నన్ను వుండనీయడానికి సమ్మతించాడు. ఉద్యోగం నుంచి నేను విముక్తి పొందిన కొద్దిరోజులకే శారద జీవితం నుంచి విముక్తురాలైందిగా. ప్రొద్దు పోవడమెలా?

ఆనాటి నుంచి నా ఉనికినిగమనించేవారిలోశేఖరము, ఈ పిల్లలు మాత్రమే వున్నారు. నన్నానాడు సన్మానించిన వారెప్పుడన్నా కన్పించినా నన్నెరగనట్లే వ్యవహరిస్తున్నారు. అయినా నాకివేమీ పట్టలేదు. ఒకరోజున ఏదో ఆలోచనలతో సతమతమౌతూ శేఖరం దగ్గరకు బయలు దేరాను. దారిలో ఎవరో "మాస్టారూ" అని పదే పదే కేకలు వేస్తున్నారు. నేనిప్పుడు మేస్టారును కాదు. నన్నెవరూ అలా పిలిచేవారు లేరు. నన్ను కాదులే అని ముందుకు సాగాను. ఆ కేక ఇంకా దగ్గరగా వినిపించింది.

పాతిక ముప్ఫైఏళ్ళ పిల్ల. చక్కగా వున్నది. మంచి చదువు సంస్కారము వున్నట్లు తోచింది. అమాంతం నా కాళ్ళమీద పడ్డది. ఏమీ తోచలేదు. ఒక అపరిచిత వ్యక్తి నడిరోడ్డు మీద నా కాళ్లను పట్టుకొని వుండడం వింతగా తోచింది. నుంచుంది.

ఎవరమ్మా నువ్వు? ఏం కావాలి?

'నన్ను మరచిపోయినారా? మేస్టారూ! అరుణను.'

అరుణా కరుణా...

అలాగే పిలిచేవారు వెనక.

అరుణా అనే శబ్దం వింటే కరుణ అనే పదం స్ఫురిస్తుందిలే.

గుర్తు పట్టారా?

జ్ఞాపకం రావడం లేదు. వయస్సుతో మతి మరుపు...

నేను నమ్మనండీ. ఏడేళ్ళ క్రితం నన్ను చనిపోనీయకుండా ధైర్యం చెప్పి, ఓదార్చారు. ఆత్మవిశ్వాసాన్ని నూరిపోశారు. గుర్తు లేదూ? ఏడేళ్ళ తర్వాత నా భర్త నన్ను స్వీకరిస్తాడని జోస్యం చెప్పి నాకో ఉపాధి కల్పించారు. ఇంకా వివరంగా చెప్పాలంటే...

వద్దులే. అంతా స్ఫురిస్తున్నది. మీది ప్రేమ వివాహం కదూ?

బొనండీ.

వరహీనమైనా ప్రేమ అనే గుడ్డితనంలో నీ తల్లి దండ్రుల మాటగాని, నా మాటగాని వినిపించు కోలేదుగా అప్పుడు. మీ మామగారెలా వున్నారు.

క్షమించండి. మీరు చెప్పిన గడువుకి కొంచెం ముందుగా ఆయన పోయినారు. ఆ తర్వాతనే శ్రీనివాస్ నన్ను రమ్మని అర్థించాడు.

వెళ్ళావా?

మీ శిష్యురాలినే కదా! ఇంకా ఏవి అవమానాలు భరించాలో అని ఆయననే వచ్చి తీసికొని వెళ్ళమన్నాను. మీ జోస్యం ఫలించి, నా అదృష్టం కుదటబడితే ఇవాళే వస్తారు. నిన్నటికి మీరు పెట్టిన ఏడేండ్ల గడువు తీరింది.

శుభం. దీర్ఘ సుమంగళీభవ!

మీరు మా ఇంటికి వచ్చి మమ్మల్ని ఇద్దరినీ దీవించాలి.

అలాగేనమ్మా. వస్తా. పనుంది.

ఆ పిల్లల దగ్గరకేగా. మరచిపోకండి. సాయంత్రం తప్పక రావాలి. మా ఆయనను మీరు వచ్చేదాకా పోనీయను.


వచ్చేశాను. అరుణ జీవితం కుదటపడ్డది. తృప్తిగా గాలి పీల్చాను. శేఖరం దగ్గరకు వెళ్ళేసరికి పెద్దమనుషులతో మాట్లాడుతున్నాడు. పిల్లల దగ్గరకు చేరాను. వాళ్ళలో ముగ్గురికి నాకు తోచిన పేర్లనే పెట్టుకొని పిలుస్తాను. పలుకుతారు. వాళ్ల ముఖాలను చూస్తే నా దగ్గర చదువుకున్న ముగ్గురు ఆడపిల్లలు గుర్తుకు రావటమే కారణం. భర్త పెట్టిన హింసలను భరించలేక ఆత్మహత్య చేసికొన్న కల్యాణి పోలికలున్న పిల్లను కల్యాణి అని పిలుస్తాను. దాని సంతోషానికి అవధులు లేవు. పదహారేళ్ళు వుంటవి. అనుమానాలతో అవమానింపబడిన సావిత్రి ఇల్లు వదలి ఎక్కడో వుద్యోగం చేసుకుంటూ గౌరవంగా బ్రతుకుతున్నది. దానిలాగా కన్పించే పిల్లను సావిత్రి అన్నాను. మొదట్లో కోపగించుకున్నా తర్వాత తర్వాత చాలా మాలిమి ఐంది. కోపావేశంలో భర్తను తగలరాని చోట కొట్టి వితంతువైనది సరోజ. అచ్చగా అలాగే కన్పించిన మూడవపిల్లకు సరోజ అని పేరు పెట్టుకున్నాను. ఈ ముగ్గురూ సమవయస్కులే. అరుణను గుర్తు పట్టలేకనా? ఈ ముగ్గురినీ ఒక దారిలోకి తీసికొని రావాలనే తపనతో నాల్గోవ్యక్తిని నెత్తిన వేసుకోవటానికి తీరిక ఎక్కడుంది? శేఖరం పిలిస్తే వెళ్ళాను. నాకు సీలు వేసి ఇచ్చిన కవరు మీద సన్మానం చేసిన వారి సంతకాలు కన్పించినవి. వారి సమక్షంలో ఆ కవరును తెరచినట్లు, అందులో వున్న పైకాన్ని వారి ఎదటే లెక్కించినట్లు, మొత్తం ఐదువేలని వారంగీకరించినట్లు సంతకాలు. ఆనాడు ఏభైవేలన్నారు.

అనాథలకు ఐదువేలు చాలులేరా, శేఖరం.

ఏభై అన్నారుగా ఆనాడు. నాకు అనుమానం వేసిందిరా, కావీ. పైగా నేనేమో ఈ అనాథలకు వస్తున్న డబ్బును సంగ్రహిస్తున్నానని ప్రచారం చేస్తున్నారు. అందుకే వాళ్ళ ఎదటే ఈ పని చేయక తప్పలేదు.

పోనీలే గాని దీనితో ఏమన్నా కష్టాలు కొద్దిగానన్నా తీరగలవా?

ఐదువేలే అయినా ఐదులక్షలకిమ్మతున్నదీ పైకానికి.



డార్విన్ కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ విశాఖపట్నంవారు సాహితీ వల్లభ శ్రీ కె.వెంకటశివయ్యకు సన్మానం జరిపినప్పటి దృశ్యం. సన్మానం చేస్తున్న మహారాష్ట్ర గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావు అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఎస్.హెచ్.రావులను ఈ చిత్రంలో చూడవచ్చు.

ప్రస్తుతానికి బాధ తగ్గింది. అందరూ నిలాగే వుంటే...

పని వుంది. వస్తా.

డైరీ ఎంతవరకు తయారైంది?

పిల్లల అందరి తలిదండ్రుల పేర్లను, వారి చిరునామాలను, ఏ పరిస్థితులలో వీళ్ళనిక్కడకు చేర్చింది తెలుసుకున్నాను. కొద్దిమందికి తల్లులు గతించారు. ఇంకా కొద్దిమందికి తండ్రులు లేరు. మిగిలిన వాళ్ళను క్షేమంగా వాళ్ల ఇళ్ళల్లోకి చేర్చాలి.

కల్యాణి లేదు. సావిత్రిని కలుసుకోవాలి. ఈలోగా అరుణను శ్రీనివాస్ స్వీకరించాడు. క్షేమంగా వుంటున్నారు. సావిత్రి వెళ్ళిపోవడంతో అనుమానం దృఢతరమైన భాస్కరే పిల్లను ఇక్కడ చేర్చాడు. అతనిని

> ## స్త్రీ విమోచన
>
> మహాత్ముని సుభాషితాలు
> మరీ మరీ వినిపిస్తే...
> విమోచన నిజమనుకొని
> విని ఓట్లిచ్చారు స్త్రీలు
> రద్దులన్ని దిద్దలేక
> అన్న అలసిపోతుంటే
> ఓట్లిచ్చిన పాట్లాయని
> వాపోతున్నారు స్త్రీలు
>
> —కొండపల్లి కోటేశ్వరమ్మ

కలుసుకొన్నాను. భార్య ఎక్కడో ఏలూరు ప్రాంతంలో వుద్యోగం చేస్తున్నదని, గౌరవప్రదంగా బ్రతుకుతున్నదని తెలుసుకున్న భాస్కర్‌లో కాస్త మార్పు కన్పించింది. నా ప్రోత్సాహంతో అప్పుడప్పుడు వచ్చి పిల్లను చూచి వెళ్తున్నాడు. ఈ పిల్లకు సంరక్షకుడుగా శేఖరే వీళ్ళ చదువు సంధ్యలను పర్యవేక్షిస్తున్నాడు. కాలేజీ చదువులలోకి అడుగు పెట్టగలిగారు. తరచుగా వస్తూ పోతూ వుండడం చేత భాస్కర్ తన పిల్లను చూడకుండా వుండలేకపోతున్నాడు. కాని సావిత్రి తిరిగి వస్తే పిల్లను కూడా తీసికొని పోగలనని శేఖరంతో అనడం విన్నాను. ఎలాగో తీరిక చేసికొని ఏలూరు వెళ్ళి సావిత్రిని కలుసుకున్నాను. పిచ్చిపిల్ల మరిచిపోయినానని అనుకుంది.

సావిత్రీ, పిల్లను చూడాలని అన్పించదా?

ఎందుకన్పించదు, మాస్టారూ? లేని అనుమానాలతో వేధించబడ్డ నాకు మనశ్శాంతి కరువైంది. ఇక్కడకు వచ్చినా పిల్లను గూర్చి బెంగగానే వుంటున్నది. కాని...

నీ దగ్గరకు పంపమంటావా?

ఆయన రానీయరేమోనని......

భాస్కర్ దగ్గర లేదులే. మా దగ్గరే వుంటున్నది.

అంటే?

నా మిత్రుడు శేఖరం ఇలాంటి పిల్లలను పోషించి సక్రమమార్గంలోకి తీసికొని రావటానికి ఒక వసతి గృహం నడుపుతున్నాడు. నా చేతనైన సహాయం వే చేస్తున్నాను. కాలేజీలో చేరింది.

భాస్కర్ వచ్చి చూచిపోతున్నాడు.

ఆయన దగ్గరకు పంపుతారా?

తీసికొని వెళ్తానని అంటున్నాడు, కాని నిన్ను కూడా తీసికొని వెళ్ళితేనే పిల్లను పంపగలమని చెప్పాను.

ఊరుకున్నారా?

లేదు. నన్ను కలుసుకొని రమ్మన్నాడు.

మీరుభయులూ కలిసి జీవిస్తేనే పిల్ల భవిష్యత్తు బంగారు బాటలో వుంటుంది.

మేస్టారూ, ఇంత శ్రమ ఎందుకు తీసుకుంటున్నారో అవగతం కావడం లేదు.

నీలాంటి అభాగినులైన ఆడపిల్లలు మా వసతి గృహంలో చాలామంది వున్నారు. వాళ్లలో కొద్దిమందినైనా తలిదండ్రుల దగ్గర చేర్చగలిగితే కొంతవరకు ధన్యులము.

ఎంతమంది వున్నారేమిటి?

కల్యాణి కూతురు, సరోజ పిల్ల వున్నారు. వీళ్ళు కాక తల్లులు లేని వారు, తండ్రులు లేనివారు, ఉభయులు లేని వారు ఒక పాతికమంది వున్నారులే.

అరుణ కూడా మాతోనే పదువుకున్నది తెలుసుగా మీకు. దాని కాపరం సంగతి కూడా మాస్తున్నారా?

శ్రీనివాస్ తీసికొని వెళ్ళడంతో ఆ బాధ్యతతీరింది. తీరికవేళల్లో అరుణ కూడా సహాయం చేస్తున్నది. శ్రీనివాసేమో కొంతమందిని కలుపుకుని వసతిగృహానికి ధనసేకరణ చేస్తున్నాడు. పిల్లలకు చాలా కావలసి వుంటవిగా.

ఇంత చేస్తుంటే తల్లిదండ్రుల దగ్గరకు పోవడానికి పిల్లలు అంగీకరిస్తారా అని అనుమానమండీ.

అదంతా మాకు వదలివేసి నువ్వు బయలుదేరిరా. పిల్లను చూచివెళ్ళవుగాని. భాస్కర్ కలిస్తే నీ సమస్యకు పరిష్కారం వెదుక్కోవచ్చు.

మళ్ళీ అవహేళనకు గురి అయితే......

నా మాట మీద నమ్మకం లేదా? సావిత్రీ!

## తరంగాలు

ప్రేమ మేఘమెచట ఫెళఫెళలాడునో
నవ్వు పూలకారు నడుమునచట
రంగుల హరివిల్లు పొంగుగా సంధించు
మేఘమల్లె ప్రేమ మృత్యువైరి

—కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ

అరుణ మీ మాట విని బాగుపడ్డదిగా. నాకేమీ భయం లేదు, మాస్టారూ. తప్పక వస్తాను.

తర్వాత సావిత్రి వచ్చి మా వసతిలోనే దిగింది. పిల్లను చూసుకుంది. కొన్ని ఏళ్ళ ఎడబాటు. ఇతర పిల్లలను పరామర్శిస్తున్న సమయంలో అరుణ కలుసుకుంది. ఒకదాని వెంట ఒకటి. భాస్కర్ వచ్చి సావిత్రిని చూచి చకితుడైనాడు. కళ్ళు చెమర్చినవి. ఏకాంతంగా మాట్లాడుకున్నారు. ఏం మాటలు జరిగినవో తెలియదు. పిల్లను తీసికొని వెళ్తామని అన్నారు. రెండో సావిత్రి మొండికేసింది. ఎంతో అనునయించి, ప్రతి దినము నే వచ్చి చూసిపోతూ వుంటానని అభయమిచ్చిన తర్వాత అంగీకరించింది. కల్యాణిని కూడా రమ్మంటే అది రానన్నది. తల్లి లేని పిల్ల. తండ్రి మీద ద్వేషం పెంచుకున్నది. సరోజకు తల్లిమీద పగ. ఐనా ఇద్దరూ అరుణకు, శ్రీనివాస్‌కు ఆత్మీయులైనారు. సరోజ తల్లిని కలుసుకోవాలి. ఆలోచిస్తూ నా గదిలోకి వచ్చి చూస్తే ఏముంది? నా డైరీ మాయమయింది. ఎంత వెదికినా కన్పించలేదు. ఎవరికి దీనితో అవసరం? అది లేకపోతే సరోజను కలుసుకుని మాట్లాడలేను. చివరకు తెలిసింది. అరుణ తనతో చెప్పి తీసికొని వెళ్ళిందని శేఖరం అన్నాడు. అంటే నే చేయు సంకల్పించిన వాటిలో కొన్నింటినైనా అరుణ సాధించదలచిందా? సరోజ ఇక్కడ లేదు. నెల్లూరు దగ్గర వుంటున్నది. కొన్నిరోజులు ఎందుకో అరుణ కన్పించలేదు. ఏమైంది? సరోజ దగ్గరకు వెళ్ళిందా? కళ్యాణిని ఏం చెయ్యాలి? తండ్రి ఎలా వున్నాడో? పిల్ల సంగతి మరచిపోయినాడా? మళ్ళీ వివాహం చేసుకున్నాడా? అన్నీ ప్రశ్నలే. సమాధానాలు లేవు. కాలమే సమస్యలను పరిష్కరిస్తుందని అనుకోలేదు. అరుణ కాలేజీలో వుద్యోగం చేస్తున్నది. ఇన్ని రోజులు సెలవు ఇచ్చారా? కనుక్కోవాలి. తల్లీదండ్రీ లేని పిల్లలు మా పిల్లలే. వీళ్ళమీదే ఎక్కువ శ్రద్ధ చూపాలి. సంఘంలో తల ఎత్తుకొని తిరిగే రీతిగా దిద్దాలి. శ్రీనివాస్ చాలా ఉత్సాహంగా వున్నాడు. చదువు సంధ్యలు, బట్టలు, తిండి, పిల్లలకు కావలసిన ఇతర సదుపాయాలు- వీటన్నింటికీ ఎంతైనా కావాలవి. అనాథలమని వాళ్ళు అనుకోరాదు. శేఖరమింకా పెళ్లి ఎందుకు చేసుకోలేదో! నాకన్నా చాలా చిన్నవాడే. సరోజను చేసుకోవాలని




వనితా జ్యోతి
సచిత్ర మాసపత్రిక

వనితాభ్యుదయానికి
అత్యున్నత రాజపథం
'వనితాజ్యోతి' నెలనెలా
పఠనం





వనితల
మనోభావాలను
ప్రతిబింబిస్తూ
మిమ్మలరిస్తున్న
ఉత్తమ శ్రేణి పత్రిక

అనుకున్నాడని, దాని తలిదండ్రులు వేరే సంబంధం చేయడంలో వివాహ ప్రసక్తిని విరమించుకున్నాడని విన్నా. దాని పిల్లకోసమే ఈ గృహాన్ని ఏర్పరచాడా? ఆ పిల్లతోనే ఎక్కువ కాలం గడుపుతున్నాడు. ఐతే సరోజ రెండో పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడితే వీడు చేసుకుంటాడా? వీడు కన్పించగానే చాలా ఆనందంగా వుంటుంది కూడా. వయస్సు వస్తున్న పిల్ల ఏమనుకుంటుంది? ఏమిటి ఈ ఆలోచనలు. కొంతమంది అనాథలకు సంరక్షకులు దొరికితే పంపించాము. అప్పుడప్పుడు వెళ్ళి పరామర్శించి వస్తున్నాము. బాగానే వున్నారు. క్రొత్త పిల్లలు చేరుతున్నారు అరుణ ఏమైనట్లు? వచ్చింది వారం రోజుల తర్వాత సరోజను వెంటబెట్టుకుని. నమస్కారాలు చేసి డగ్గుత్తికతో పలకరించింది.

సరోజా, గతాన్ని మరచిపోయి నీ పిల్లను చూసుకో.

ఎలా మరచిపోగలను మాస్టారూ? చేయాలని చేయలేదు. నా పాపం పండి అలా జరిగిపోయింది. ఏం చేయను?

నీకిష్టమైతే...


అరుణ చెప్పిందేనా?

ఏం చెప్పిందో నాకు తెలియదుగా.

మీకు తెలియకుండా ఎలా వుంటుంది? మీకు చెప్పకుండా ఏ పనీ చెయ్యదుగా!

అందుకే నా డైరీని తస్కరించింది.

అలా అనకండి. మీరు చేయదలచిన పనులను కొన్నింటినైనా చేయాలనే సంకల్పంతోనే డైరీని తీసుకున్నదట. కాని మీకు కోపం వచ్చిందేమోనని భయపడుతున్నది.




ఆ భయం ముందుండాలి. సరేగాని ఏం చెప్పింది.

శేఖరం విషయం?

ముందు నీ పిల్లతో మాట్లాడు.

అది నన్ను చూస్తేనే భగ్గుమంటున్నది. మీరే దానిని నాతో సరిగా మాట్లాడేటట్లు చేయాలి.

అదీ సంగతి. ఎలాగో కష్టపడి సరోజను దాని కూతురు దగ్గరకు తీసుకొని వచ్చాను. చాలాసేపు మాట్లాడుకున్నారు. అలా రెండు మూడు రోజులు వారి సంభాషణలు సాగినవి. రాజకీయ సంభాషణలలాగా తోచినవి. సుహృద్భావ వాతావరణంలో రాజకీయనేతల సంభాషణలు జరిగినవని, పరస్పరావగాహన కుదిరిందని అంటారు. కాని ఏ వదంతినైనా దానిని ఖండించేదాకా నమ్మవద్దని ఒక విజ్ఞుడన్నాడు. వీళ్ళ సంభాషణలకు అంతులేనట్లున్నది. ఎవరకు ఈ చర్చలలో శేఖరం కూడా పాల్గొంటున్నాడని అరుణ చెప్పింది. కల్యాణి విషయమాలోచించాలి. మిగిలిన వారి సంగతి? సావిత్రి క్షేమంగా వున్నది. ఇక్కడే ఏదో పాఠశాలలో పని చేస్తున్నానని చెప్పింది. కల్యాణి తండ్రితో మాట్లాడి వస్తే? శ్రీనివాస్‌ని పంపాలి. అరుణ ద్వారా శేఖరం నిర్ణయం తెలిసింది. సరోజ కూడా అంగీకరించింది. దాని కూతురు ముందే నిశ్చయించుకోవటంతో మార్గం సులువైంది. ఈ వసతి గృహానికి అధికారిణి కూడా వచ్చింది. శ్రీనివాస్ సహాయంతో స్థానిక కళాశాలలో సరోజకు వుద్యోగం లభించింది. నా శ్రమ కొంతవరకు వీరంతా పంచుకోగలుగుతున్నారు. ఒక్కొక్క వ్యక్తిని గురించి నే సేకరించి వ్రాసుకున్న వివరాలను చదివి సరోజను మళ్ళీ ఒక ఇంటిదానిని చేయగలిగింది. కల్యాణిని ఏం చేస్తుంది? శ్రీనివాస్ విషయాలను చదువుకుని నవ్వుకుందా? సిగ్గుపడిందా? ఎవరు చెప్తారు. సావిత్రి, సరోజలు సుఖంగా వున్నారు. అరుణ ఎంతో ఆనందంతో వుంటున్నది. శ్రీనివాసే నాకిప్పుడు కుడి భుజమైనాడు. నా దగ్గర చదువుకోలేదన్నమాటే గాని నా శిష్యుల కన్నా మిన్న.

చాలా డబ్బును సేకరించి ట్రస్ట్ పెట్టగలిగాడు. దానిని నా ఆధ్వర్యంలో వుంచమంటే వీలు లేదని గట్టిగా చెప్పగలిగాను. శ్రీనివాస్, అరుణ, సావిత్రి, భాస్కర్,

**Join at Once**

**Popular & Efficient Educational Institute In the World!**

**1. M.B.A., M.B.M., A.M.I.B.A., A.M.I.B.M., D.B.A., D.B.M., M.A., M.Com., L.L.B., B.G.L., B.Ed.,** (For Degree Holders) **2. D.Com., I.Com., B.Com. (Hons)., M.Com.,** (All one sitting) (For SSLC/PUC/HSC/INTER Passed Or Failed Are Allowed) **3. OSMANIA B.A.,/B.Com.,/M.A.,/M.Com.,** (One Sitting) For PUC/Inter/Hr. Sec/Graduate Candidates) **4. B.A., B.Com., M.A., (M.U.)** (No Previous Qualification Required) **5. A.M.I.E., A.M.I. MECH.E. EQUIVALENT TO B.E.,** (For SSLC/PUC/HSC/INTER Candidates) **6. ALLOPATHY/AYURVEDIC 7. TELEPHONE/TELEGRAPHIC 8. S.S.L.C. 9. H.S.C.**

**GOLDEN OPPORTUNITY !**
**BEST RESULT !!**

*For Particulars Send* **Rs.3/-** *by M.O.*

**SRI MURUGAN TUTORIALS**
(Estd: 21-3-1952 GOVT. REGD. No. 3072)
**H.O.: Rishivandiyam – 606 205 (T.N.)**

**R.O.: 416-A, Mount Road, Madras-35.**
**B.O.: 41, Arcot Road, Madras-24.**

# ఆచార్య రోణంకి వారి స్మృతులు

ఒకనాడు సాయంత్రం నాలుగు గంటలకు ఒక విద్యార్థితో కలిసి (ఆంధ్రా) యూనివర్శిటీ ముందు రోడ్డు గుండా (సిరిపురం డౌన్) పోతున్నాను. మేము విశాఖపట్నం టౌను వైపు నడుస్తున్నాము. ఒక తెల్లదొర టౌను నుండి మా వైపు మీదికి వస్తున్నాడు. అతనికి చంపలు (సైడ్ బర్న్స్), మీసాలూ, గడ్డం - లేవుగాని పొడుగాటి జుత్తు వెనక్కి వేలాడుతూ వుంది. నాకు వెర్రి పుట్టి నా పక్కనున్న అబ్బాయితో "పొడుగు జుత్తు మగాళ్లని చూస్తే నాకు క్రోధం వస్తుంది. నా జేబులో కత్తెర లేదుగాని, వుండివుంటే ఈ తెల్లవాడి జుత్తు కత్తెరించేసి వుందును" అని ఇంగ్లీషులో అన్నాను. అమెరికన్ ఉచ్చారణ, ఇంగ్లీషు ఉచ్చారణ వేరు వేరుగా వుంటాయి. గాని ఇంగ్లీషు వారికి అమెరికన్ ఉచ్చారణ, అమెరికన్లకి ఇంగ్లీషువారి ఉచ్చారణ - ఏ మాత్రం ఇబ్బంది పెట్టవు. నేను ఇంగ్లీషును, ఇంగ్లీషువారి ఉచ్చారణతో మాట్లాడుతాను. ఆ తెల్లమనిషికి నేనన్నది వినిపించినట్టుగా వుంది. నా దగ్గిరకి వచ్చి "క్షౌరశాల చూపిస్తే నా జుత్తు కట్ చేసుకుంటాను" అన్నాడు అమెరికన్ ఉచ్చారణ గల ఇంగ్లీషులో. నేను అతనితో ఇంగ్లీషులో" డౌన్‌టౌన్ వెళ్లు. నీకు చాలా హెయిర్ కటింగ్ సెలూన్లు కనిపిస్తాయి *Walk right into one of them and have your hair cut"* అన్నాను.

అతనికి ఇరవై రెండో ఇరవైమూడో సంవత్సరాల వయస్సు వుంటుంది. "నీవేదేశం వాడివి?" అని అడిగాను. నేను అమెరికన్‌నని జవాబిచ్చాడు. నీవేమిటి చేస్తున్నావని అడిగాను. అతను, "నేను విస్కాన్సిన్ యూనివర్శిటీలో క్లాసిక్స్ చదువుకుంటున్నాను" అన్నాడు. నేను - గ్రీక్, లాటిన్ క్లాసిక్సా?— అని తిరిగి అడిగాను. అతను ఔనన్నాడు.

## ఎమేజింగ్

అతనితో కలిసి నడుస్తూ హోమర్ రచననుండి ఐదారు చరణాలు (ప్రాచీన గ్రీక్), లాటిన్ భాషనుండి వర్జిల్ రచించిన ఏనైడ్ (Aeneid) నుండి షుమారు ఇరవై చరణాలూ వల్లించాను.

అతను నిలబడిపోయి మెడ మీదికి చాచి, గగన ముఖుడై ఎమేజింగ్ (Amazing) అని తన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు. ఒక అర నిముషంపాటు మేం ఇద్దరం మాట్లాడకుండా ఒకరినొకరు చూస్తూ నిలబడిపోయాం. అతను తెలుగు సంస్కృత భాషలు నేర్పే ఆర్ట్సు కాలేజీ (ఓల్డ్ ఆర్ట్సు కాలేజీ అంటారు. కాన్వొకేషన్ థియేటర్ ఎడమ ప్రక్కవుంది) వైపు నడచి వెళ్లిపోయాడు. నేను నాతో ఉన్న అబ్బాయి మా దారిన మేం టౌన్‌లోకి వెళ్ళాం. ఇది 73, 74లలో జరిగిన సంఘటన.

— మానేపల్లి

సరోజ, శేఖరం అందులో సభ్యులు. నేనొక సలహాదారునిగానే వుండడానికి సమ్మతించాను. గృహం లో ఆడపిల్లలు ఎదుగుతున్నారు. సగంపైగా వృత్తి విద్య లలో ఉత్తీర్ణులై వారి పొట్ట వారు పోషించుకోగలుగు తున్నారు. కల్యాణిని ఏం చేయాలి? పెరుగుతున్నది. వివాహం చేయాలి. దాని తండ్రి అంగీకరించాలిగా. సావిత్రి, సరోజ తమ తమ పిల్లలకు పెళ్ళిళ్లు చేసుకోగలరు. కళ్యాణి సంగతి నేనే చూడక తప్పదు. ముందుగా రఘునుంచి అభ్యంతరం రాకుండా చూడాలి. దారి కన్పించటంలేదు. శ్రీనివాస్‌ని పంపించా. తనకా పిల్లతో ఎలాంటి సంబంధం లేదని, నీ ఇష్టము వచ్చినట్లు చేయవచ్చునని రఘు లిఖితపూర్వకంగా జవాబు తెచ్చాడు. కల్యాణికి చెప్పలేదు. వేయి కళ్ళతో కాపాడుతున్నా. అంటే నేను ఇంద్రుణ్ణి కాదు. అనిమిషుణ్ణి అసలేకాదు, చదువులో బాగాపైకి వచ్చింది. ఒక్క ఏడాదితో చదువైపోయి స్థిరపడాలి. ఐనా ఈ సమస్యను విడదీయడానికి చాలా చిక్కులున్నవి. ఈలోగా అరుణ ఒక పిల్లవానిని కన్నది. చాలా బాగున్నాడు. గుండ్రని ముఖం. బోసి నోరు. విరిసి కన్నులలో కలలు. ఆ కలలోనే ఇంతకాలం జీవించి వున్నాను. కాని నా కలలను ఎవ్వరికీ చెప్పుకోలేదు. కల్యాణి చదువయేసరికి ఈ పిల్లవాడికి ఏడాది నిండబోతున్నది. శ్రీనివాస్ కొంత సమాచారమందించాడు. దానిని ఆధారం చేసికొని కల్యాణితో మాట్లాడాను.

కల్యాణీ, నీ చదువు ఐపోయింది. ముందు సంగతి ఆలోచించావా?

లేదు మాస్టారూ. మీరే ఆలోచించి చెప్తారనే నిశ్చింతగా వున్నాను.

మీ నాయన దగ్గరకు వెళ్ళి వుంటావా?

వస్తే పోను. మీరే నాకు తల్లీ, తండ్రీ.

ఉద్యోగం చేస్తావా?

మీరు చేయమంటే.

స్వతంత్రంగా ఏమీ ఆలోచించలేవా?

ఆలోచించగలను. కాని మీకన్నా ఎక్కువగా ఏమీ ఆలోచించలేను.

నీకు వివాహం చేస్తే గాని నీ బుద్ధి వికసించదు.

వరుణ్ణి చూచారా?

నువ్వు చూడవా?

మీరు చూసి ఆమోదిస్తే చాలు, మాస్టారూ!

రామానంద్‌ని చూచావా?

ఎవరతను?

శ్రీనివాస్‌కి చిట్టచివరి తమ్ముడు. నిన్ను అతని కిచ్చి పెళ్లి చేస్తే బాగుంటుందని అనుకున్నా

ఆయన అంగీకరించారా?

నువ్వు ముందుగా ఒప్పుకుంటే మిగతా విషయాలను మాట్లాడుతా.

మీ ఇష్టమే కానీయండి. ఐనా అరుణతో మాట్లాడి తుది నిశ్చయాన్ని ఆవిడ తెలిపితే ఏమీ అనుకోరుగా.

కానీయి.

రెండోరోజున అరుణ చెప్పింది. శ్రీనివాస్‌తో మాట్లాడి కల్యాణిని ఒక ఇంటిదానిని చేయగలిగాను. తృప్తిగా వున్నది.

అరుణ పిల్లవానితో చాలాసేపు గడుపుతున్నాను. వయస్సు ఇంకా పైన పడుతున్నది. వాడి కళ్ళలో అగాధమైన సాగరపు లోతు. పైన నీలిమేఘాల ఛాయలు. ఈ ఛాయల వెనుక ఎన్నో కలలు. నాకా కలలు చిరపరిచితాలు. ఏదో అద్వితీయ శక్తి భాసిస్తుంది. వాడి కళ్ళల్లోకి చూస్తూ మంద్రస్వరంతో అర్థించాను.

ప్రపంచజ్ఞానంలో విజ్ఞులైన వారు నా హృదయ తంత్రులను మ్రోగనీయరు. నా మనోవీచికలను ప్రసరింప జేయనీయరు. హృదయము, మనస్సు అలసిపోయినవి. మళ్ళీ ఆ కలలను అన్నింటినీ నాలో స్పందింప జేయి. తిరిగి రావాలి ఒక్కసారి.

నీ కళ్లలోని కలలు కొద్దిగానైనా నా కళ్ళలోకి రావాలి.

అరుణ, శ్రీనివాస్, కల్యాణి నా ప్రార్థనను విన్నారని తెలిసిపోయింది. వాళ్ళు ఎప్పుడు వచ్చారో తెలియదు. వింటే మటుకు నాకేం? ఆ కలలలో కొన్నింటికి రూపనిష్పాదన చేయగలిగాననే తృప్తి వున్నది. అది చాలదూ ఈ జీవితానికి?

